క్లుప్తంగా

సంపద కంటే చదువు గొప్పది



వనుగుమ్మలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి

ముంచంగిపుట్టు: మండలంలోని వనుగుమ్మ జీయూపీ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకా లు, బ్యాగులను వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సక్రమంగా పాఠశాలకు రావాలని, చదువులను నిర్లక్ష్యం చేస్తే జీవితంలో భర్తీ చేయలేమని, తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చెప్పిన మాటలను శ్రద్ధగా వినాలని, సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని, దేశానికి సంపద నేటి విద్యార్థులేనన్నారు. దేశ జౌన్నాత్యాన్ని కాపాడగల శక్తి విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. హెచ్ఎం అబద్ధం, ఒరియా వలంటీర్ శంకర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

175 మందికి వైద్య పరీక్షలు

రంపచోడవరం: దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేటలో బుధవారం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆస్పత్రి చైర్మన్ నామ శ్రీనివాస్, ఎండీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో ఎంపీపీ కుంజం మురళీ, జడ్పీటీసీ శిరసం సత్యవేణి, సర్పంచ్ కారం కృష్ణబాబు , పెద్దబ్బులు వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో సుమారు 175 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. గర్భిణులు, మహిళలకు మల్టీ విటమిన్ టాబెట్లు, ప్రోటీన్ పౌడర్లు ఉచితంగా ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు కందుల బాబ్జి మాట్లాడుతూ గోకవరంలో ఆదిత్య ఆస్పత్రిలో అన్ని రకాలైన వైద్య సేవలు లభిస్తాయన్నారు.

రైతుల వివరాలు అప్‌లోడ్ చేయాలి

కూనవరం: అన్నదాత సుఖీభవ పథకంలో అర్హత ఉండి పేరు రాకపోతే రైతు సేవా కేంద్రంలో వెంటనే రైతులు తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఏవో సీహెచ్ దేవీ సూచించారు. జాబితాలో పేరు లేకుంటే ఈనెల 13వ తేదీ లోపు గ్రీవెన్స్‌లో అప్‌లోడ్ చేయాలని ఇన్‌చార్జీలను ఆదేశించారు.

జి.మాడుగుల: మండలంలో రైతు సేవా కేంద్రాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ సంబంధించి అర్హుల జాబితాను అందుబాటులో ఉంచినట్టు ఏవో కె.వరప్రసాద్ తెలిపారు. జాబితాలో పేర్లు లేనివారు ఈనెల 13వ తేదీలోగా అర్జీలు అందజేయాలని సూచించారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వి.ఆర్.పురం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సాయి రమణ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని, యోగా, వ్యాయామం చేయాలని సూచించారు. సతీష్, మంగ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల నూతన కమిటీ ఎన్నిక

రంపచోడవరం: బీజేపీ మండల కమిటీ ఎన్నికను జిల్లా పార్టీ అధ్యక్షురాలు శాంతికుమారి, సంస్థాగత ఎన్నికల ఇన్‌చార్జి గంగయ్య సూచనల మేరకు బుధవారం నిర్వహించారు. కమిటీ అధ్యక్షుడిగా విశ్వరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు సీతారామన్నదొర, బుల్లికొండలదొర, కృష్ణారెడ్డి, బాబూరావు, ప్రతాప్‌దొర, ప్రసాద్ ఉన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



చింతపల్లి: లంబసింగి ఘాట్‌రోడ్డులో లారీ అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. ప్రస్తుతం చింతపల్లి నుంచి లంబసింగి వరకూ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. ఈ పనుల్లో ఉపయోగిస్తున్న పొక్లెయిన్‌ను మైదాన ప్రాంతానికి లారీపై తరలిస్తుండగా అదుపు తప్పి ఘాట్‌రోడ్డులో ప్రమాదానికి గురైంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు.

శాశ్వత భవన నిర్మాణానికి వినతి

సాక్షి, పాడేరు: పాడేరులో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి శాశ్వత భవనం నిర్మాణానికి ఆర్థిక సాయం ఆ సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ వై.డి.రామారావుకు జిల్లా రెడ్‌క్రాస్ ప్రతినిధులు బుధవారం వినతిపత్రం అందజేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన రెడ్‌క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశానికి జిల్లా చైర్మన్ గంగరాజు, ప్రధాన కార్యదర్శి జి.గౌరిశంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు, కోశాధికారి సూర్యారావు, సభ్యులు ప్రసాద్‌నాయుడు, సంజీవరావు, సుబ్రహ్మణ్యం, రవి, శ్రీనివాస్, విజయలక్ష్మి, కృష్ణారావు, జిల్లా సమన్వయకర్త సత్యనారాయణ హాజరయ్యారు.

నేడు బోనాల పండగ

వై.రామవరం: మండలంలోని వెదురునగరంలో భువనేశ్వరి ఆశ్రమ ప్రాంగణంలో మహాంకాళి అమ్మవారి ఆలయంలో గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా బోనాల పండగను నిర్వహిస్తున్నట్టు ఆశ్రమ నిర్వాహకులు సాయిరామ్ గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. భక్తులు తరలిరావాలని కోరారు.

వెతలు తీరేనా?

- అందని అంబులెన్స్ సేవలు • సర్వీసింగ్ వెళ్లి తిరిగిరాని వాహనాలు
- 30 రోజులు దాటినా అందుబాటులో రాని వైనం
- 50 గ్రామాల గిరిజనులకు తప్పని బాధలు • పట్టించుకోని అధికారులు



గూడెం కొత్తవీధిలో పీహెచ్‌సీ

గూడెంకొత్తవీధి: అత్యవసర సమయంలో ఆదుకునేది అంబున్స్‌లు మాత్రమే. ఎక్కువ ప్రమాదాలు లేదా గర్భిణీ స్త్రీలను ప్రసవాల కోసం ఆస్పత్రులకు తీసుకురావడం లేదా వైద్య సిబ్బంది వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు వాటిని ఉపయోగిస్తారు. అత్యవసర సమయంలో ప్రాణాలు పోసే అంబులెన్స్‌లు మూలకు చేరాయి. దీని మూలంగా మారుమూల గ్రామాల నుంచి రోగులను తీసుకువచ్చేందుకు అవస్థలు పడుతున్నారు. సర్వీసింగ్‌కు వెళ్లి నెల రోజులు కావస్తున్నా వాటిని తిరిగి ఆస్పత్రులకు రాలేదు. ఆర్.వి.నగర్, గూడెం కొత్తవీధి ఆరోగ్య కేంద్రాలకు చెందిన అంబులెన్స్‌లు నెల కిందట సర్వీస్ చేసేందుకు విజయనగరం వెళ్లాయి. అవి అందుబాటులో వచ్చి సేవలందించకపోవడంతో దాదాపుగా 50 గ్రామాల గిరిజనులకు కష్టాలు తప్పడం లేదు. అయితే అవి ఆర్.వి.నగర్, గూడెం ఆస్పత్రుల నుంచి ఇటీవల వచ్చిన అంబులెన్స్‌లు ఐదువేల కిలోమీటర్ల దూరం తిరగడంతో సర్వీసింగ్ చేసేందుకు పంపించారు. అలా సర్వీసింగ్ పూర్తయిన అంబులెన్స్‌లకు అక్కడ నిధులు చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఇంత వరకు జరగకపోవడంతో అంబులెన్స్‌లు అక్కడ నుంచి కదలడం లేదు.దీని మూలంగా అత్యవసరమైతే చింతపల్లి నుంచి అంబులెన్స్‌ను తీసుకువస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో మా గ్రామంలోని రోగులు, గర్భిణులను అత్యవసర పరిస్థితుల్లో సమీప ఆస్పత్రులకు తరలించేందుకు నానా అవస్థలు పడుతున్నాం. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు విన్నవించినా స్పందన లేకుండా పోయింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

– రాము, ఆర్.వి.నగర్, జి.కె.వీధి మండలం

చర్యలు తీసుకుంటాం

రెండు మూడు రోజుల్లో అంబులెన్స్‌లు వచ్చేస్తాయి.వాటికి సంబంధించి ఇవ్వాల్సిన చెక్కులను సిద్ధం చేశాం.రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకుంటున్నాం.

– డాక్టర్ ప్రతాప్, ఏడీఎంహెచ్‌వో, పాడేరు

జెర్రెలలో అదే పరిస్థితి

జెర్రెల ఆరోగ్య కేంద్రం అంబులెన్స్ కూడా పాడైంది. ఇది నెల రోజులుగా మరమ్మతులు చేయాల్సి రావడంతో నిలిచిపోయింది. దీంతో గర్భిణులు, ప్రసవాలకు, అత్యవసర పరిస్థితుల్లో రోగులకు సేవలందక ఇబ్బందులు తప్పడం లేదు. అత్యవసరమైతే ఇతర ప్రాంతాలకు తరలించేందుకు ఇబ్బందులు వస్తున్నాయి. ఇప్పటకైనా ఉన్నతాధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

తప్పుడు ప్రచారాలు మానుకోవాలి



పండా రామకృష్ణదొర

రంపచోడవరం: రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి గురించి, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గురించి గాని మాట్లాడే అర్హత మండల టీడీపీ నాయకులకు లేదని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఎస్టీ సెల్ కన్వీనర్ పండా రామకృష్ణదొర చెప్పారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా కరోనా సమయంలో ఎంతో సాయమంది ప్రాణాలు కాపాడడం జరిగిందని గుర్తు చేశారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తామని ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం హామీలు గుప్పించి, అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఒక్క పథకం అమలుచేయలేదని, అసలు అభివృద్ధి జాడే లేదని స్పష్టం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలన దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని గుర్తు చేశారు. మన్యంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీదే అన్నారు. కూటమి ప్రభుత్వం అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని, గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు వైఎస్సార్‌సీపీపై తప్పుడు ప్రచారం మానుకోవాలని హితవు పలికారు.

ఉపాధ్యాయుడి మృతికి సంతాపం



వీరేష్‌లింగం నాయుడు (ఫైల్)

ముంచంగిపుట్టు: మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాల–1లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా(పీఈటీ) పనిచేస్తున్న మట్టం వీరేష్‌లింగం నాయుడు(55) బుధవారం ఉదయం గుండెపోటుకు గురై మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండల కేంద్రం ఉపాధ్యాయ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న వ్యాయామ ఉపాధ్యాయుడు వీరేష్‌లింగంనాయుడుకు బుధవారం ఉదయం 5 గంటల ప్రాంతంలో ఆకస్మికంగా గుండె నొప్పి రావడంతో ఆస్పత్రిలో తీసుకెళ్లే క్రమంలో గుండెనొప్పి ఎక్కువై మృతిచెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వీరేష్‌లింగంనాయుడు స్వగ్రామమైన హుకుంపేట మండలం మట్టం పంచాయతీ కేంద్రానికి మృతదేహాన్ని తరలించి, అంత్యక్రియలు పూర్తి చేశారు. వ్యాయామ ఉపాధ్యాయుడు వీరేష్‌లింగం నాయుడు మృతి పట్ల పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీ, సిబ్బంది, ఉపాధ్యాయులు, సహచరులు సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘనంగా ‘బొత్స’ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న అరుణకుమారి తదితరులు

అరకులోయటౌన్: మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ జన్మదిన వేడుకను బుధవారం నియోజకవర్గ కేంద్రమైన అరకులోయలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపీపీ కార్తికో అరుణకుమారి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి అప్పాలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ పార్టీ బలోపేతానికి చేస్తున్న సేవలను పలువురు కొనియాడారు. పలువురు నాయకులు ఆయనను ఫోన్‌లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నారావు, డాక్టర్ వైఎస్సార్, టిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ తడబారికి సురేష్ కుమార్, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పి.రమేష్, ఎంపీటీసీ సభ్యుడు దురియా ఆనంద్‌కుమార్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గుడివాడ ప్రకాష్, మాజీ సర్పంచ్ గొల్లోరి గోపాలరావు, నాయకులు కిరణ్‌కుమార్, నర్సింహమూర్తి, బాలరాజు, మాధురి శివ, గురునాయుడు, హస్తినకుమార్, సుక్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రాయితీలపై రైతులకు అవగాహన



మాకవరంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో మురళీకృష్ణ



చౌడుపల్లిలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రీనివాసరావు

ముంచంగిపుట్టు: మండలంలోని మాకవరం, పెదగూడ పంచాయతీల్లో ఏవో మురళీకృష్ణ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అందిస్తున్న రాయితీపై అవగాహన కల్పించారు. పంటలకు బీమా గురించి వివరించారు. సర్పంచులు గంగాధర్, బాబూరావు, ఎంపీటీసీ సభ్యుడు గణపతి, మండల ఉద్యానశాఖ అధికారి శరణ్య మాధురి, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఇంద్రకుమారి, రైతులు పాల్గొన్నారు.

చింతపల్లి: మండలంలోని చౌడుపల్లి పంచాయతీ కేంద్రంలో ఏవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గిరిజన కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ద్వారా ప్రభుత్వ పథకాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 11మంది కౌలు కార్డులకు గుర్తింపుకార్డులు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం నుంచి అందే ప్రయోజనాలను వివరించారు. కౌలు రైతులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఏవో సూచించారు. వీఆర్‌ఓ పద్మ, వీహెచ్‌ఏ రాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసకావద్దు



తనిఖీలు చేస్తున్న ఎస్‌ఐ రమేష్

చింతూరు: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చింతూరు సీఐ దుర్గాప్రసాద్, ఎస్‌ఐ రమేష్ అన్నారు. వారు స్థానిక గురుకుల పాఠశాలలో మత్తు పదార్థాల వలన కలిగే అనర్థాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్కా, ఖైనీ వంటి పొగాకు పదార్థాలు తినడం కారణంగా క్యాన్సర్ బారినపడే అవకాశముందని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాల్లోని కిరాణా, పాన్ దుకాణాల్లో వారు నిషేధిత గుట్కా ప్యాకెట్లు ఉన్నట్టు తనిఖీలు నిర్వహించారు. గంజాయి, సిగరెట్లు, గుట్కా ప్యాకెట్లు వంటివి విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని వారు షాపు యజమానులను హెచ్చరించారు.

పంచాయతీ అభివృద్ధి పనులపై సూచనలు



వై.రామవరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బాపన్నదొర



ముంచంగిపుట్టులో సచివాలయ సిబ్బంది, కార్యదర్శులతో ఎంపీడీవో సూర్యనారాయణమూర్తి

వై.రామవరం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.బాపన్నదొర అధ్యక్షతన పంచాయతీల పురోగతిపై మండలస్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయాల సిబ్బందికి బుధవారం శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ శిక్షణ తరగతు ల్లో పేదరిక నిర్మూలన, ఆరోగ్యకరమైన పంచాయతీ, నీటి సమృద్ధి, పరిశుభ్రం, పచ్చదనం, స్వయం సమృద్ధి, మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, భద్రత, సుపరిపాలన తదితర అంశాలపై పూర్తి అవగాహన కల్పించారు.

ముంచంగిపుట్టు: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ పాలనపై సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో సూర్యానారాయణమూర్తి మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

డ్రగ్స్ అనర్థాలపై అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ భరత్‌కుమార్‌నాయక్



కళాజాత ప్రదర్శిస్తున్న కళాకారులు

అరకులోయటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై డుంబ్రిగుడ మండలంలోని మోదమాంబ కళాజాత బృందం ద్వారా బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి వాటికి బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని హితవుపలికారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని స్థాపించాలన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ కో–ఆర్డినేటర్ మొష్యా అనిత కుమారి, వైస్ ప్రిన్సిపాల్ పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీవోలు వై.విజయలక్ష్మి, పసుపులేటి నాగబాబు, అధ్యాపకులు గణేష్, రాజు, బి.లచ్చన్న, ఎస్.సోంబాబు, కె.సునీల్‌కుమార్, ఎస్.అప్పా రావు, కామేశ్వరరావు, కళాజాత బృందం ప్రతి నిధులు శేఖర్, మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



బూరుగువీధిలో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కిశోర్

జి.మాడుగుల: జి.మాడుగుల, బంధవీధి, సింగర్భ, బీరం గ్రామ సచివాలయం పరిధిలోని జి.ఎం.కొత్తూరు, బూరుగువీధి, కొడాపల్లి తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో జి.మాడుగుల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బి.కిశోర్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనారోగ్యమైతే అశ్రద్ధ చేయకుండా ఆస్పత్రికి, వైద్యసిబ్బందిని సంప్రదించి వైద్యం పొందాలన్నారు. ఆరోగ్యవిస్తరణాధికారి నడిగట్ల ప్రకాష్, హెచ్ఏ శోభన్, ఆశ కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వరద పునరావాస కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం



చినార్కూరులో చేతిబోరు పనులు

కూనవరం: వరద పునరావాస కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్న చేతిపంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పాయం రంగమ్మ, చినార్కూరు సర్పంచ్ సున్నం అభిరామ్ అన్నారు. గత నెల 27న కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అధ్యక్షతన చింతూరులో జరిగిన వరద సమీక్ష సమావేశంలో వరద బాధితులు పునరావాస కేంద్రాల్లో ఎదుర్కొంటున్న తాగునీటికి ఇబ్బందులను ప్రస్తావించినట్టు ఎంపీపీ పాయం రంగమ్మ తెలిపారు.దీనిపై స్పందించిన కలెక్టర్ ఆరు బోర్లు మంజూరు చేశారని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భానుప్రకాష్ తెలిపారు. చింతూరు ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు బుధవారం పంద్రాజుపల్లి, చినార్కూరు పునరావాస కేంద్రాల్లో చేతి పంపులు వేశామన్నారు.

కార్మిక హక్కులు పరిరక్షించాలని ఆందోళన



ముంచంగిపుట్టులో ర్యాలీ చేస్తున్న సీఐటీయూ నేతలు, కార్మికులు



దుంబ్రిగుడలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు, సీఐటీయూ నేతలు



పెదబయలులో మానవహారం నిర్వహిస్తున్న కార్మికులు, నాయకులు



కొయ్యూరులో ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, నేతలు



సీలేరులో ఎపి జెన్‌కో ఎస్‌ఈకు వినతిపత్రాన్ని అందజేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు



రంపచోడవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



చింతూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు,కార్మికులు



అడ్డతీగలలో నిరసన తెలియజేస్తున్న కార్మికులు



ఎటపాక తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మిక సంఘ నేతలు



రేఖపల్లిలో మానవహారం చేస్తున్న నాయకులు, కార్మికులు



వై.రామవరంలో మానవహారం నిర్వహిస్తున్న సీఐటీయూ నేతలు, కార్మికులు



కూనవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు, కార్మికులు



గంగవరంలో హైవేపై మానవహారంగా ఏర్పడి నిరసన తెలుపుతున్న కార్మికులు

ముంచంగిపుట్టు: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వాడవాడలా భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ, గిరిజన, ఆదివాసీ తదితర సంఘాల ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ కార్మిక చట్టాలు, హక్కులు కాపాలడాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని అంటూ నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. కొత్త చట్టాలను తీసుకువచ్చి పని ఒత్తిడి పెంచుతుందన్నారు. కార్మికుల న్యాయం జరిగే వరకు పోరాటాలు ఆగవన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల కార్మికులకు 8 గంటల పని దినాలు రద్దు చేసి 10 గంటల పని దినాలు అమలు చేసిందన్నారు. పెంచిన పని దినాలు వెంటనే తగ్గించాలని, అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్‌వాడీ, ఆశ, మిడ్‌డే మీల్స్ వర్కర్ల చదువుతున్న పిల్లలకు తల్లికి వందనం, కార్మికులకు గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉపాధి హామీలో 200 రోజులు పని కల్పించాలన్నారు. భవన నిర్మాణం, ఆటో , హమాలీ తదితర అసంఘిటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలన్నారు. ఎన్‌పీఎస్, యూపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలన్నారు. కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికులకు స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముంచంగిపుట్టులో జరిగిన ర్యాలీలో నాయకులు శంకర్‌రావు, లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్, పార్వతి, శాంతమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: మండలంలోని జరిగిన కార్యక్రమంలో మహిళ శ్రామిక సంఘం జిల్లా నాయకులు వి.వి.విజయ, సీఐటీయు నాయకులు పోతురాజు, సురేష్‌కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర, నాయకులు సన్నిబాబు, సునీల్‌కుమార్, గంగాధరం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో సీటూ నాయకులు సూరిబాబు, వీవోఏలు మల్లేశ్వరరావు, శోభన్‌బాబు, చంటి తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో కార్యక్రమంలో సీటూ నాయకులు బి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో సీపీఐ నాయకులు లచ్చిరెడ్డి, అనసూయ, మంజుల, గోవిందు, బుచ్చన్నదొర తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: మండలంలోని జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ, యూటీఎఫ్ నాయకులు కిష్టయ్య, సురేష్, లక్ష్మణ్, రాజయ్య, నాగేశ్వరరావు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండలంలోని జరిగిన కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, హరనాథ్, మాధవధార, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అడ్డతీగల: మండలంలోని జరిగిన కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో నాయకులు కె.శాంతిరాజు, బేబిరాణి, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో నాయకులు సున్నం రంగమ్మ, రాజేశ్వరి , చినబాబు, సంతోష కుమార్, ప్రదీప్, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో నాయకులు రాణి, రమణమ్మ, రామయ్యమ్మ, సుజాత, కటాక్షం తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన కార్యక్రమంలో నాయకులు పెంటయ్య, రాజేశ్వరి, రంగమ్మ, సీతారామయ్య, శ్రీనివాస్, నాగేశ్వరరావు, ఉపేంద్ర, మురళి తదితరులు పాల్గొన్నారు.